నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం
25-8-2025


## లక్ష్మి చెరువును సందర్శించిన ఏసిపి కెవిపి రాజు

- గణేష్ నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలి
- సీఐ నందీశ్వర్ రెడ్డి
- మండపం నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యుత్ అధికారులను తప్పనిసరిగా సంప్రదించాలి
- యాచారం పోలీసుల సహకారం తీసుకోవాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పనిసరి







**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 24):** మండల పరిధిలో చింతపట్ల లక్ష్మీ చెరువును ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి సందర్శించారు. ఆదివారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాచారం మండలంలో తగినంత వర్షాలు కురువకపోవడంతో ఏ గ్రామంలో చెరువులు నిండ లేదు. చింతపట్ల లక్ష్మీ చెరువులో నీళ్లు ఉండడంతో చెరువును సందర్శించడం జరిగింది. గణేష్ నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా.. శోభయాత్రకు తగిన ఏర్పాట్లు పోలీసులు పరిశీలించడం జరిగింది. గణేష్ మండపం నిర్వాహకులతో, గ్రామ యువకులతో ఏసిపి మాట్లాడారు. గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు. మండపనిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. మండపాల వద్ద విద్యుత్ సరఫరా కనెక్షన్ల కోసం, సామాన్యులు స్తంభాలను ఎక్కరాదు. విద్యుత్ అధికారులను తప్పనిసరిగా సంప్రదించాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడాలి. మండపంలో పెండింగ్ వైర్లను అమర్చరాదు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగి ప్రాంతాలలో మండపాలు ఏర్పాటు చేయొద్దని పోలీసులు హెచ్చరించారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద మ్యూజిక్, డీజేలు పెట్టి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండపాల వద్ద ఎంతటి వారైనా మద్యం సేవించరాదు. జూదం ఆడరాదు. చట్టానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు పాల్పడకూడదు. మండపాలు గాలికి, వానకు, కూలి పోకుండా పక్కగా నిర్మించుకోవాలి. ఏదైనా సమాచారం కోసం 100 లేదా యాచారం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై ఉయ్యాల మధుకు గ్రామ యువకులు కాయితి కరుణాకర్ రెడ్డి, కొండ నవీన్ రెడ్డి, దేవరకొండ మధు, మాజీ వార్డ్ మెంబర్ సద్గుణ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు, క్రికెట్ ఆటగాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడంలో పోటీ అవసరం

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**





**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు24):** ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడంలో వ్యాపార రంగం ఆరోగ్యకరమైన పోటీకి సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ రోడ్డులో ఎస్ బి ఐ బ్యాంక్ పక్కన సుజిత్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, వినీత్ రెడ్డి, వరుణ్ రెడ్డి కలిసి నూతనంగా ప్రారంభించిన "తెలంగాణ భగారబువ్వ కోడికూర రెస్టారెంట్" ప్రారంభోత్సవానికి వేరువేరుగా ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ.."రెస్టారెంట్ పేరు ఆకట్టుకునేలా ఉందని, అదే విధంగా రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందిస్తే ప్రజల ఆదరణతో మంచి విజయాలు సాధిస్తారని" శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ కౌన్సిలర్లు నందకిశోర్, ఈశ్వర్ రాజు, బీఆర్ఎస్ టౌన్ యువత అధ్యక్షులు లంకల రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాయకులు నక్కల వెంకటేష్, రాజారెడ్డి, దినేష్ సాగర్, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమం



**నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :** ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ కు మార్చాలని, రాష్ట్రంలో ఉన్న బిసిలందరిలో ముదిరాజు కులస్తులు ఎక్కువ శాతం ఉన్నందున స్థానిక ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ముదిరాజుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ అన్నారు. సిద్ధిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం మునిగడప గ్రామంలో తెలంగాణ ముదిరాజు పోరాట సమితి సౌజన్యంతో టి ఎమ్ పీఎస్ ఉపాధ్యక్షుడు రాగులు రాజు, హేమ సురేష్ , జగదేవ్ పూర్ మండల మహిళ అధ్యక్షురాలు కొన్నే జయమ్మ ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమం మునిగడప గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు సుంకర బోయిన మహేష్ మాట్లాడుతూ ముదిరాజుల టీఎం పీఎస్ పల్లె బాట కార్యక్రమం నీలం మధు ఆదేశానుసారం గ్రామాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. యాభై ఏడూ సంవత్సరాలు దాటినా ప్రతి మత్స్యకారునికి పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో బీసీలలో ఎక్కువ శాతం ముదిరాజులం ఉన్నామని, బీసీ కులగణన ద్వారా నిరూపితమైందని పేర్కొన్నారు. కనుక మేమేంత ఉన్నామో మాకు అంత రిజర్వేషన్ల ను కలిపించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాబోవు రోజుల్లో హైదరాబాద్ లో భారీ ఎత్తున బహిరంగసభ నిర్వహిస్తామని, ఆ సభకు ముదిరాజులందరూ హాజరయ్యి ముదిరాజుల ఐక్యత ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ ముదిరాజ్, (టి ఎమ్ పి ఎస్ ) ఉపాధ్యక్షులు , అశోక్ ముదిరాజ్ లు , వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, మహిళలు ముదిరాజులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం



**శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్**



**నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24** బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని 375వ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపన్నగౌడ్ పోరాట పటిమను, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, ఆయన బాటలో బహునులు, గౌడ కులస్థులు నడువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మీనర్సాగౌడ్, మాజీ సర్పంచ్ లు బి అనిల్, వెంకటపూర్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ దేజోజీ భూమేష్, నాయకులు కోరిపోతన్న, మోహన్ యాదవ్, తాటివార్ రమేష్, లడ్డు పోతన్న, ఆత్మ డైరెక్టర్ పతంగే కిషన్, మదన్ మోరే, జీవన్, మేత్రి సాయినాథ్, బత్తిని సాయినాథ్, నాయకులు రామకృష్ణ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ దేవేందర్ గౌడ్, తిరుపతి గౌడ్, సాయిబాబా గౌడ్, పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి అంజయ్య చేసిన సేవలు మరువలేనివి: వంగేటి లక్ష్మారెడ్డి





**తుర్కయంజాల్- నేటి ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరు మాజీ సర్పంచ్ మేకం లక్ష్మి భర్త, మాజీ సర్పంచ్ మేకం అంజయ్య మేకం అంజయ్య సంవత్సరీకం సందర్భంగా ఆదివారం రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగేటి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకుడిగా, మాజీ సర్పంచ్‌గా తొర్రూరు గ్రామ అభివృద్ధికి అంజయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి తొర్రూరు గ్రామ సీనియర్ నాయకుడు బండమీది కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి లక్ష్మారెడ్డి నివాళులర్పించారు.

## ముధోల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు లోలం భూమున్న, అధ్యక్షులు షఫీ ఉల్లాఖాన్, ప్రధాన కార్యదర్శి పీసర శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్య క్షుడు కోలేకర్ పోతాజీ, సహాయ కార్యదర్శి మల్లెపూల ఓమేష్, కోశాధికారి పీసర మహేందర్ గౌడ్, సలహాదారులు చంద్రమణి, రామారావు, కార్యవర్గ సభ్యులు గంట మురళి గౌడ్, రాజేశ్వర్, తజూముల్ హైమద్, ఎంఏ ఖాలిక్, మమ్మద్ హైదర్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను సన్మానించిన గ్రామాభివృద్ధి కమిటీ



**నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24**

భైంసా మండలంలోని వాలేగాం గ్రామ అభివృద్ధి కమిటీ నూతనంగా ఎన్నికైన వాలేగాం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ని కలిసి శాలువా కప్పి పూలబొకేతో సభ్యులు సన్మానం చేశారు. అనంతరం గ్రామలోని హనుమాన్ మందిర్, పాఠశాల ప్రహరీ గోడ తదితర సమస్యలను చెప్పారు. దానికి ఎమ్మెల్యే సమస్యల పైన సానుకూలంగా స్పదించినారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పుండలిక్ పటేల్,క్యాషియర్ మహేష్ పటేల్,బాలు పటేల్, బీజేవైఎం భైంసా మండల ఉపాధ్యక్షులు,ఎస్ గంగాప్రసాద్, కమిటీ సభ్యులు సతీష్, శీను, పోతన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దంగా సురవరం జీవితం..



**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:**
కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, పోరాట యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు. తుర్కయంజాల్ చౌరస్తాలో సురవరం చిత్రపటానికి సీపీఐ నేతలు నివాళులర్పించారు. సీపీఐ మున్సిపల్ కార్యదర్శి అనంతుల కాటంరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని పోరాటంసురవరం సుధాకర్‌రెడ్డి చేశారని కొని యాడారు. విద్యుత్ పోరాటంతో పాటు అనేక సమరశీల పోరాటాలు నిర్వహిం చారన్నారు. మతోన్మాదం పైన నిక్కచ్చిగా పోరాటం చేయడంతో పాటు అనేక వ్యాసాలు రాశారన్నారు. సురవరం ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా అనేక ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో సురవరం గళమెత్తి నినదించారని పేర్కొన్నారు. నిజాయితీకి నిలువుటద్దంగా సురవరం జీవితం కొనసా గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.శివకుమార్, అనురాధ, విజయ, సుందరమ్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడారంగంలో జీవితంలోనూ సత్తా చాటాలి

## ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంబవ్.



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య ఆగస్టు 2 4**
చింతపల్లి మండల, నసర్లపల్లి గ్రామంలో యువత క్రీడారంగంలోకి రావాలని ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ యువతకు వారి వంతుగా క్రీడా సామాగ్రి, వాలీబాల్ నెట్ అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కూడా అందిస్తుందనడం. అందుకే స్కూల్ స్థాయి నుంచి పిల్లలకు ఆటలను ఓ భాగం చేస్తుంటారు. అంతేకాకుండా క్రీడలకు ఉన్న ప్రాముఖ్యతను చాటి చెబుతూ ప్రభుత్వాలు సైతం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. ఎలాంటి కష్ట సమయాల్లోనైనా క్రీడలు నమ్మకాన్ని, సంతోషాన్ని ఇస్తాయి. ఆటలను ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోండి. మీతో పాటు మీ పక్కన ఉన్న వారిని పాల్గొనడానికి కృషి చేయండి. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి పరమేష్, రాశిక శివకృష్ణ, ఆదినారాయణ, షేక్ నజీర్, నల్లవెల్లి నరసింహ్మా, హరికృష్ణ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆలయాలకు ఊరేగింపు రథాలు బహూకరణ





**ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 23)**
బూడిద రాంరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గ పరిధిలో పోచారం, శేరిగుడా, ఇబ్రహీంపట్నం ,దండుమైలారం గ్రామాలలోని ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథాలను ఉప్పరిగుడా మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి ,భగీరథ సాగర్, సామల శ్రీనివాస రెడ్డి,గోరిగే రమేష్,మంగ ఐలేష్ ,శేఖర్,దండే నరసింహ, బోసుపల్లి చంద్రశేఖర్ ,మడుపు గోపాల్, గారిగే రమేష్,పోరెడ్డి సురేందర్ రెడ్డి, ఆర్మీ మోహన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఉపాధ్యక్షులు నరాల వెంకటేష్, అజయ్ ,వెంకటేష్ ఓరుగంటి నరసింహ గౌడ్ , వట్టిపల్లి రాంరెడ్డి ,బత్తుల వెంకటేష్ ,ఎల్లాపల్లి రాములు నల్లోళ్ల వినయ్ కుమార్, మడుపు శ్రీశైలం ,పోరెడ్డి దేవేందర్ రెడ్డి ,భీమ అర్జున్ రెడ్డి ,జన్మన్ రెడ్డి ,ఓరుగంటి నగేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత సుదర్శన్ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతసూర్య.ఆగష్టు. 24 :**
మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న ప్రముఖ నేత, పార్టీ ముద్దుబిడ్డ సోతుకు సుదర్శన్ గారు 58వ వసంతాన్ని పూర్తి చేసుకుని 59వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సుదర్శన్ గారిని శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తల సమక్షంలో సుదర్శన్ గారు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. నాయకులు మాట్లాడుతూ సుదర్శన్ గారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సుదర్శన్ గారిని అభినందిస్తూ పలువురు పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నన్ను విశ్వసించి ఇంతటి ప్రేమ చూపుతున్న కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలతో ఉంటూ, వారి అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తాను" అని అన్నారు.

మందమర్రి పట్టణంలో జరిగిన ఈ వేడుకలు పండుగ వాతావరణంలో సాగగా, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ కార్యకర్తలు, స్నేహితులు, స్థానిక ప్రజలు పోటీపడటం విశేషం.



సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి గారు మరణించిన సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి.
**ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 2)**

# క్రీడలలో యువకులను ప్రోత్సహించాలి

## మార్కుక్ మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి




**నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :**
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం క్రీడాకారులు వాలీబాల్ క్రీడలలో రాష్ట్ర స్థాయిలో విజయాలు సాధించాలని మార్కుక్ మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇషా ఫౌండేషన్ నిర్వహించిన గ్రామోత్సవం వాలీబాల్ పోటీలు సిద్దిపేట లో నిర్వహించారు. అందులో భాగంగా మార్కుక్ వాలీబాల్ టీం మూడవ స్థానంలో నిలిచింది. ఇలాగే రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలను సాధించాలని కోరారు. క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుంది అని అన్నారు. క్రీడలో పాల్గొన్నవారు సంతోష్,కుమార్,చింటూ,భాస్కర్,వశి, ప్రవీణ్,అంజి,గణేష్, రంగా కరుణాకర్ గౌడ్, పాల్గొన్నారు.